Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143





Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 147 | Thusday : 21.05.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :147 | గురువారం : 22.05.2025 | వెల : 3 | పేజీలు : 4

# ప్రపంచానికి భారత్ అందిస్తున్న వరం

# యోగా





**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

11వ యోగా ఇంటర్నేషనల్ డేను ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. నాగరికతకు భారతదేశం పెట్టింది పేరన్నారు. యోగా మన వారసత్వమని.. యోగా ఇంటర్నేషనల్ డేగా గుర్తింపు రావడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కారణమన్నారు. యోగా మెరుగైన జీవనానికి దోహద పడుతుందని తెలిపారు. నేడు ప్రపంచంలో అన్ని దేశాల్లో జరుపుకునే కార్యక్రమం యోగా అని చెప్పుకొచ్చారు. యోగా అనేది కొద్దిమందికో లేక.. కొన్ని ప్రాంతాలకో సంబంధించింది కాదన్నారు.

అందరి జీవితాల్లో యోగా అనేది ఒక భాగం కావాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా అని చెప్పుకొచ్చారు. ఫొటోలు, ఈవెంట్ కోసం ఒక రోజు చేసే కార్యక్రమం కాదన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పు తీసుకొచ్చే కార్యక్రమం యోగా అని తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రధాని మోదీ ఒక దీక్ష , పట్టుదలతో చేస్తున్నారన్నారు. నేటి (బుధవారం) నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర - 2025పేరుతో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. 5 లక్షల మందితో వచ్చే నెల 21 తేదీన యోగా డే నిర్వహిస్తామని.. ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌లో యోగ డే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 10 లక్షల మందికి యోగా సర్టిఫికెట్ ఇస్తామన్నారు.

యోగా వల్ల తనకు మానసిక ప్రశాంత ఏర్పడిందని ముఖ్యమంత్రి అన్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు యోగాను ప్రమోట్ చేస్తున్నాయని తెలిపారు. 27 జిల్లాలో నెల రోజులపాటు యోగాంధ్ర పేరుతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మీడియా సైతం యోగాను ప్రమోట్ చేసేందుకు కృషి చేయాలని కోరారు. 2,500 మందిని మాస్టర్ ట్రైనర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

కాగా.. విజయవాడ హరిత బెరంపార్కులో యోగాంధ్ర జనజాగృతి కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజులపాటు యోగాంధ్ర ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ ఇవ్వనున్నారు. నిపుణులు రూపొందించిన యోగా కామన్ ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ, అభ్యాసం చేస్తారు. యోగాలో శిక్షణ పొందిన కనీసం 20 లక్షల మందికి సర్టిఫికెట్ల జారీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జూన్ 21న విశాఖ ఆర్‌కే బీచ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో, వార్డు స్థాయిలో ప్రజలకు యోగా ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తామని.. ప్రతిఒక్కరూ తమ జీవన మార్గంలో యోగా అభ్యసనాన్ని భాగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం) ఎంటీ కృష్ణబాబు తెలిపారు. యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, యోగా ఔత్సాహికులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కీలక రాజకీయాంశాలపై వైఎస్ జగన్ ప్రెస్‌మీట్



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, గుంటూరు**

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రేపు మీడియా సమావేశం నిర్వహించనున్నారు. కీలక రాజకీయ అంశాలపై ఆయన మీడియా ద్వారా ప్రజలకు సందేశం ఇస్తారని పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంతో పాటు ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు తగినంత సమయం మైక్ ఇవ్వని పరిస్థితుల్లో తాను మీడియా ముందుకు వచ్చి మాట్లాడతానంటూ వైఎస్ జగన్ కూటమి ప్రభుత్వం కొలువు దీరిన తొలినాళ్లలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి అధికారంతో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రతీకార రాజకీయాలను ఆయన ఎండగడుతూ వస్తున్నారు. అంతేకాదు.. గత వైఎస్సార్‌సీపీ హయాంలో కొనసాగిన సంక్షేమం ఆగిపోవడం, ఉద్దేశపూర్వకంగా అన్ని వర్గాల లబ్ధిదారులను కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుండడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రేషన్ డెలివరీ వాహనాలను నిలిపివేయడం లాంటి.. తాజా అంశాలపైనా ఆయన మాట్లాడే అవకాశం కనిపిస్తోంది.

## తెలంగాణలో భా వర్షం



- ఈదురు గాలులతో వర్షం
- హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం
- తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు
- బుధవారం తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

## యూపీఐ లావాదేవీలు ఇక మరింత సురక్షితం

- కేంద్రం కీలక ఆవిష్కరణ
- మొబైల్ ఆర్థిక మోసాల కట్టడికి కేంద్రం చర్యలు
- 'ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్' (ఎఫ్ఆర్ఐ) ఆవిష్కరణ
- ఫోన్‌పే, పేటీఎం, గూగుల్‌పే వంటి సంస్థలకు డిఐపి హెచ్చరికలు
- అనుమానిత నంబర్లకు రిస్క్ ఆధారిత వర్గీకరణ






## సాయుధ దళాలను చూసి గర్వపడుతున్నాం

- ప్రధాని నరేంద్ర మోదీ
- సంఘటనా స్థలం నుంచి పెద్ద మొత్తంలో ఆయుధాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి
- ఆపరేషన్‌లో చాలా మంది మావోయిస్టులు తీవ్రంగా గాయపడ్డారని అంచనా.
- మావోయిజం ముప్పును తొలగించేందుకు, ప్రజలకు శాంతియుత, ప్రగతిశీల జీవితాన్ని అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## డాలర్స్ దివాకర్ రెడ్డికి సన్మానం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 21:**
శ్రీకాళహస్తి తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాలర్స్ దివాకర్ రెడ్డిని బుధవారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియచేయడంతో పాటు శ్రీకాళ హస్తీశ్వరస్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. డాలర్స్ దివాకర్ రెడ్డి భవిష్యత్తులో ఇలాంటి పదవులుమరెన్నో అలంకరించాలని బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పేరం నాగరాజు నాయుడు, రంగినేని చెంచయ్య నాయుడు, చెంచయ్యయాదవ్, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# నేడే చిత్తూరు జిల్లా టీడీపీ మహానాడు

### కడప వేదికగా జరుగనున్న మహానాడు విజయవంతం పై చర్చించిన , జిల్లా అధ్యక్షుడు.., చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..ప్రధాన కార్యదర్శి, టీడీపీ శ్రేణులు..

### జిల్లా మహానాడును జయప్రదం చేయాలని తెలుగు తమ్ముళ్లుకు పిలుపునిచ్చిన పార్లమెంటు అధ్యక్షుడు..,చిత్తూరు పార్లమెంటు సభ్యులు...



**చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 21:**
ఈ నెల 22న చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి పార్లమెంట్ జిల్లా స్థాయి మహానాడు సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి.., బుధవారం చిత్తూరు జిల్లా టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సి.ఆర్ రాజన్, టీడీపీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లో లీడర్, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చిట్టి బాబు నాయుడు, పార్టీ కార్యాలయం కార్యదర్శి మోహన్ రాజ్.., పార్టీ సీనియర్ నేతలు చంద్ర ప్రకాష్ తదితరులు సమావేశమై.., మహానాడు నిర్వహణపై చర్చించారు. అదే సమయంలో కడప వేదికగా జరుగనున్న మహానాడు మహాసభలను విజయవంతం చేసే అంశాల పై సుదీర్ఘంగా సమీక్షించారు. చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగే మహానాడులో తీసుకున్న నిర్ణయాలు.., తీర్మానాలను తెలుగు దేశం పార్టీ అధిష్టానానికి నివేదించే విషయాన్ని కూడా ఈ సందర్భంగా చర్చించుకున్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యమత్యంగా పనిచేసి చిత్తూరు టిడిపి కార్యాలయంలో తలపెట్టిన పార్లమెంటు స్థాయి మహానాడు సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇదే స్ఫూర్తితో కడపలో జరిగే మహానాడును కూడా విజయ వంతం చేయడంలో చిత్తూరు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కీలక భూమిక పోషించాలని నిర్ణయించారు.

## ఆర్టీసీ బస్టాండ్ ఆకస్మిక తనిఖీ చేసిన తాసిల్దార్



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 21:**
అన్నమయ్య జిల్లా పీలేరు ఏపీఎస్ఆర్టీసీ డిపో పరిధిలోని స్టాల్స్‌ను మరియు టాయిలెట్లను ఎమ్మార్వో భీమేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపు యజమానులు సమస్యలను ఎమ్మార్వో దృష్టికి తెచ్చారు వర్షం పడితే చెరువును తలపించే విధంగా ఉన్నదని షాపుయజమానులు తెలిపారు. దీనికి స్పందించిన ఎమ్మార్వో త్వరలో అన్నిటికీ పరిష్కారం చూపుతానని తెలిపారు.

## మినీ మహానాడు కార్యక్రమంలో టిడిపి నాయకులు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే21:**
గంగాధరనెల్లూరు నియోజకవర్గం ఎస్.ఆర్.పురం మండలంలోని మినీ మహానాడు కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ వి.మ్. థామస్‌ని దుశ్యాలవతో ఘనంగా సన్మానించి పూల బొకేతో అభినందనలు తెలియజేస్తున్న నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ మరియు తెలుగుదేశం నాయకులు భాష్యం సతీష్ నాయుడు టిడిపి మోహన్ మురళి ,తదితరులు పాల్గొన్నారు.

### భారత దివంగత ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీకి

## ఘనంగా నివాళులు అర్పించిన తలపా దామోదరం రెడ్డి



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 21:**
శ్రీకాళహస్తి భారతదేశ ఆధునిక సాంకేతిక నిర్మాత దివంగత ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 34 వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధికి దిశ, దశను రూపొందించినటువంటి గొప్ప దార్శనికుడు అని, భారతదేశ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయనటువంటి కుటుంబం వారిదని, ప్రపంచీకరణకు నాంది పలికి నేడు యావత్ భారత దేశ ప్రగతికి పునాదులు వేసినటువంటి గొప్ప నాయకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, యువత అధ్యక్షులు నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణ్, రాజేంద్ర, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

### డాలర్స్ దివాకర్‌రెడ్డి ప్రమాణస్వీకారంలో

## శ్రీకాళహస్తి టిడిపి నేతలు



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 21:**
శ్రీకాళహస్తి తుడా ఛైర్మన్‌గా తిరుపతి కార్యాలయంలో డాలర్స్ దివాకర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తికి చెందిన టీడీపీ నాయకులు కన్నలి ప్రతాప్‌రెడ్డి, కన్నలి ప్రవీణ్‌రెడ్డి, నాగమల్లి దుర్గాప్రసాద్, ఎన్. వినయ్‌కుమార్, సాయినాయుడు, గిరి, తదితరులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశి. ఆయనను శేషవస్త్రంతో సత్కరించి ముక్కంటి తీర్థ ప్రసాదాలను చిత్రపటాలను అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రమాణస్వీకారం అనంతరం జరిగిన ర్యాలీలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానితో కలిసి వారు పాల్గొన్నారు.

## ఘనంగా శాంతారామ్ రావు జె.పవార్ వర్ధంతి



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 21:**
శ్రీకాళహస్తి శాంతారామ్ రావు జె. పవార్ మంచితనంతో ప్రజల మనస్సు గెలిచిన వ్యక్తిగా, రాజకీయ చదరంగం తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మహానేత అని వక్తలు కొనియాడారు. పివిఆర్ గ్రూపుచే శాంతారామ్ రావు జె. పవార్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. దిస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన పవార్ కాంస్య విగ్రహానికి ఆయన కుమార్తె అర్చన జె.పవార్ నివాళులు ఘటించారు. ఈ కార్యక్రమంలో పివిఆర్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రతాప్ రావు వి.పవార్, డైరెక్టర్లు ముకుంద రావు జె.పవార్, జనార్ధ రావు జె.పవార్, అర్చన జె.పవార్, దిస్కూల్ హెడ్ మిస్ట్రెసెస్ పి.విశాల, ఉపాధ్యాయ బృందం, పట్టణం ప్రముఖులు పాల్గొన్నారు.

### శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దంపతులు







**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 21:**
కుప్పం పట్టణంలోని శ్రీప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు భువనేశ్వరి దంపతులు బుధవారం మధ్నహ్నం పాల్గొన్నారు. వేద పండితులు సీఎం దంపతులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారి విశ్వరూప దర్శనాన్ని చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మవారికి సారె సమర్పించారు. కుప్పం పట్టణంలో వేడుకగా శ్రీప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తున్నారు. అత్యధిక భారీ సంఖ్యలో ప్రజలు జాతరకు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

### సమాజంలో పిల్లల హక్కులు సంతోషకరమైన జీవనం గడిపేందుకు సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 21:**
శ్రీకాళహస్తి ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రేణిగుంట మండలంమల్లి గిరిజన కాలనీ,కొత్త వీరాపురం, వెదుళ్ళ చెరువు గ్రామాల్లో తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సమన్వయకర్తజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలు భావితరాలకు సమాజంలో అభివృద్ధి చెందాలంటే తల్లి దండ్రులు పిల్లలకు ఆరోగ్యకరమైన సృజ నాత్మకమైన స్థిరమైన మార్పును అన్ని స్థాయిలోనూ అందించాలని తెలిపారు. సాధికారికత గుర్తింపు ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం స్వీయ బాధ్యత సమగ్ర అభివృద్ధి నాయకత్వంపై నైపుణ్యాలను పెంపొందించడం సానుకూల దృక్పథం సమస్యల పరిష్కారం నిర్ణయం తీసుకో వడం సృజనాత్మకత గురించి వివరించారు. ఏర్పేడు మండలం సమన్వయకర్త శిరీష మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో అనేక సవాళ్లు పిల్లల ప్రాథమిక అవసరాలు ఆహారం దుస్తులు విద్య అందించడం వైద్యం భద్రత పిల్లలకు ఆర్థికంగా మద్దతు ఇవ్వడం భవిష్యత్తు కోసం తల్లిదండ్రుల పాత్ర సమాజంలో మారుతున్న పరిస్థితులు అనుకూలంగా తీర్చిదిద్దాలని స్నేహితులతో స్వేచ్ఛ పిల్లల హక్కులను అర్థం చేసుకోవడం విమర్శనా త్మకత ఆలోచన యాక్టివ్ క్రిటికల్ థింకింగ్ అవగాహన విద్యపై వారి నిర్ణయానికి పెద్దలు మద్దతు ఇవ్వాలని కోరారు. మారుతున్న కాలానుగుణంగా పెద్దలు కూడా తమ నిర్ణయాన్ని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మొదలైన తెదేపా గ్రామ కమిటీ నియామక ప్రక్రియ

## సభ్యత్వ కార్డుల పంపిని





**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 21:**
పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చల్లా రామచంద్రారెడ్డి సూచనల మేరకు మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) అధ్యక్షతన గడ్డంవారిపల్లి పరికిదొన ఆమినిగుంట పంచాయితీల గ్రామ కమిటీ నియామక ప్రక్రియ విజయవంతంగా జరిగింది. కార్యక్రమానికీ విచ్చేసిన మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) నాయకులు కార్యకర్తలు దుశ్శాలవతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. నియామక ప్రక్రియా సాగిన అనంతరమ్ గడ్డంవారి పల్లి గ్రామపంచాయతీ అధ్యక్షులుగా మునివెంకటప్ప పరికిదొన గ్రామపంచా యితీ అధ్యక్షులుగా చెంగలరాయప్పఆమినిగుంట గ్రామపంచాయతీ అధ్యక్ష లుగాశంకర నాయకులు కార్యకర్తల నడు మ ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.రమేష్ రెడ్డి చేతుల మీదుగా తెలుగు దేశం పార్టీ సభ్య త్వకార్డులు పంపిని చేసారు ఎన్నికకాబడ్డ మునివెంకటప్ప చెంగలరాయప్ప,శంకర దుశ్శాలవతో సత్కరించి అభినందనలు తెలియజేసారు. వీరు ఇరువురు మాట్లా డుతు మా మీద నమ్మకంతో మాకు అప్ప గించిన భాద్యతలను శ్రాద్ధశక్తులతో పని చేసి పార్టీకి నాయకులకు మంచిపేరు తెస్తామ ని తెలియజేసారు. అనంతరమ్ చల్లా రామచంద్రారెడ్డి రమేష్ రెడ్డికి ప్రత్యేక దన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్య క్రమములో మండల నాయకులు ఆవుల రామచంద్ర శ్రీనివాసునాయుడు చంద్రమౌళి గిరిరాజు బోయకొండ సుబ్బు హమీద్ ఖాన్ ఘని భూషణ గడ్డంవారి పల్లి పరికిదొన ఆమినిగుంట పంచాయి తీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో భారీ వర్షం..



**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని పలుచోట్ల వర్షం కురుస్తోంది. మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, తిరుమలగిరి, బేగంపేట, అల్వాల్, సైదాబాద్, సంతోష్‌నగర్, చాదర్‌ఘాట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడా, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్, ఎర్రగడ్డలో వర్షం పడుతోంది. దీంతో పలుచోట్ల రహదారులపై నీరు నిలిచింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు వరంగల్, సూర్యాపేట జిల్లాల్లో వర్షం కురుస్తోంది. నర్సంపేట, ఖానాపురం మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రానున్న మూడు రోజులు తెలంగాణలో వర్షాలు**

ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయి. బుధవారం తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్‌తో పాటు సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉంది. పలుచోట్లు పిడుగులు పడే అవకాశం ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.

రాత్రి సమయంలో హైదరాబాద్‌లో తీవ్రమైన తుఫాను వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ అప్రమత్తం అయ్యింది. సాయంత్రం పనులు ముగించుకుని వెళ్లేవాళ్లను అప్రమత్తం చేస్తోంది. మ్యాన్ హోల్స్, కరెంట్ పోల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని నగర ప్రజలకు సూచించింది. ఇదిలా ఉంటే.. ద్రోణి, ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాజధాని నగరంతో పాటు తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో(%ఙవశ్రీఖఅస్త్రఖఋ ఘఱఅం%) ఇప్పటికే వర్షాలు కురుస్తున్నాయి. రెండు రోజులపాటు ఈదురు గాలులు, పిడుగులతో కూడిన భారీ వానలు తప్పవని వాతావరణ శాఖ హెచ్చరించింది. పలు జిల్లాలకు ఇప్పటికే ఆరెంజ్ అలర్ట్‌లు జారీ చేసింది. ఇక పంట చేతికొచ్చే సమయం కావడంతో అప్రమత్తంగా ఉండాలని రైతులకు అధికార యంత్రాంగం సూచిస్తోంది.

**తెలంగాణకు రెయిన్ అలర్ట్**

వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. రాష్ట్ర వ్యాప్తంగా రెయిన్ అలర్ట్ జారీ చేసింది. సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉండడంతో.. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ముందస్తు ప్రణాళికలతో సమన్వయం చేసుకోవాలని సూచించింది. అలాగే..ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బెటాలియన్లను సైతం అందుబాటులో ఉండాలని ఆదేశించింది. "ఋతుపవనాలు ముందుగా రాబోతున్నాయి. అన్ని విభాగాలు అప్రమత్తంగా ఉండాలి. 2024లో కురిసిన భారీ వర్షాలకు %చీణ=ఖీ% అందుబాటులో లేకపోవడంతో గోల్డెన్ అవర్ కోల్పోయాం. 2024 సెప్టెంబర్ లాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కావొద్దు. జిల్లాల్లో కలెక్టర్లు ముందస్తు ప్రణాళికలు, సమన్వయం చేసుకోవాలి. సింగరేణి లో ప్రత్యేక శిక్షణ పొందిన రెస్క్యూ టీమ్స్ కూడా అందుబాటులో ఉన్నాయి" అని సర్క్యులర్‌లో డిజాస్టర్స్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ అరవింద్ కుమార్ పేర్కొన్నారు.

**సీఎం రేవంత్ కీలక ఆదేశాలు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సీఎస్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. "ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలి. కలెక్టర్లు.. కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలి. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలి. ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలి. జీహెచ్‌ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలి. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలి" అని సీఎస్‌ను ఆదేశించారాయన.

# ఏసీ కంప్రెసరే కారణం... తేల్చి చెప్పిన ప్రాధమిక నివేదిక

**హైదరాబాద్ :** హైదరాబాద్ చార్మినార్ సమీపంలోని గుల్జార్ హౌస్‌లో ఆదివారం తెల్లవారుజామున ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 8 మంది చిన్నారులతో సహా మె?త్తం 17 మంది మృతి చెందారు. ఈ దుర్ఘటన పాతబస్తీలో తీవ్ర విషాదాన్ని నింపింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగాయని ప్రాథమికంగా అంచనా వేసినా.. తాజాగా ప్రమాదానికి గల కారణాన్ని అధికారులు తేల్చారు. ఏసీ కంప్రెసర్ పేలి పోవటం వల్లే మంటలు చెలరేగాయని అన్నారు. ఆ తర్వాత మంటలు క్షణాల్లోనే వ్యాపించినట్లు చెప్పారుచెక్కతో చేసిన మెట్లు, విద్యుత్ మీటర్ బోర్డు, పార్కింగ్‌లో నిలిపి ఉంచిన వాహనాల సీటు కవర్లు, పెట్రోల్ ట్యాంక్ బ్లాస్ట్ కవటం వంటివి క్షణాల్లోనే జరిగిపోయాయని చెప్పారు. జీ+2 ఇంట్లో కింది అంతస్తులో నగల దుకాణం ఉండగా.. రెండో అంతస్తులో ఉన్న ఇంట్లో ప్రహ్లాద్ కుటుంబం నివాసం ఉంటుందని అన్నారు. మె?త్తం 10 గదులకు గాను.. 8 గదుల్లో ఏసీలు ఉన్నట్లు చెప్పారు. ఆ ఇంటికి సరైన వెంటిలేషన్ లేకపోవటంతో ఏసీల వినియోగం పెరిగిందని.. ఎండాకాలంలో ఏసీలను విపరీతంగా వాడడం, కంప్రెసర్లు సైతం ఇరుకు సందులోనే బిగించటంతో వాటిపై ఒత్తడి పెరిగి కంప్రెసర్ పేలినట్లు అధికారులు వెల్లడించారు. జీ+2 ఇంట్లో కింది అంతస్తులో ముత్యాల దుకాణం ఉంది. రెండో అంతస్తులో ప్రహ్లాద్ కుటుంబం నివాసం ఉంటుంది. మొత్తం 10 గదులు ఉన్నాయి. 7 గదుల్లో ఏసీలు ఉన్నాయి. ఆ ఇంటికి సరైన వెంటిలేషన్ లేకపోవటంతో ఏసీల వినియోగం పెరిగిందని.. ఎండా కాలంలో ఏసీలను విపరీతంగా వాడటం, కంప్రెషర్లు సైతం ఇరుకు సందులోనే బిగించటంతో వాటిపై ఒత్తిడి పెరిగి కంప్రెషర్ పేలినట్లు అధికారులు వివరించారు.ఇక ఈ ఘటనపై మానవ హక్కుల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ దుర్ఘటనను సుమోటోగా స్వీకరించి విచారణకు ఆదేశించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్, అగ్నిమాపక శాఖ డీజీ, టీఎస్ఎస్‌పీడీసీఎల్‌కు హెచ్‌ఆర్‌సీ నోటీసులు జారీ చేసింది. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి నివేదికను జూన్ 30వ తేదీలోగా సమర్పించాలని ఆదేశించింది. కాగా, హైదరాబాద్ నగరంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదాల్లో ఇంత మంది మరణించటం ఇదే తొలిసారి. ఈ విషాదకర ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తెలుగు రాష్ట్రాల సీఎంలు సహా పలువురు సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించాయి.

# ఖమ్మంలో దుర్గం చెరువు తరహా కేబుల్ బ్రిడ్జి

**ఖమ్మం :** హైదరాబాద్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి నగరంలో ఒక ప్రముఖ పర్యాటక ప్రదేశంగా మారింది. రాత్రి వేళల్లో వెలిగే రంగురంగుల విద్యుద్దీపాలతో ఇది సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తూనే.. ఒక అద్భుతమైన దృశ్యంగా నిలుస్తుంది. అటువంటి కేబుల్ బ్రిడ్జినే ఖమ్మం పట్టణంలోనూ అందుబాటులోకి రానుంది.ఖమ్మం నగరంలో దుర్గం చెరువు తరహాలో మున్నేరు నదిపై నిర్మిస్తున్న సుందరమైన కేబుల్ బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయి. దాదాపు రూ.180 కోట్ల వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ వంతెన ఖమ్మం నగరానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకురానుంది. వాహనాల రాకపోకలతో పాటు పర్యాటకులు సేదతీరేందుకు వీలుగా విశాలమైన ఫుట్‌పాత్‌లు, రంగురంగుల విద్యుత్ దీపాలు, ఇతర ఆకర్షణీయమైన హంగులు ఏర్పాటు చేయనున్నారు.వచ్చే వర్షాకాలం నాటికి వంతెన పిల్లర్లు స్లాబ్ స్థాయికి చేరుకునేలా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ఏడాది వరదల కారణంగా పనులు నిలిచిపోయినప్పటికీ.. ఈసారి వరదలను తట్టుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే నదికి ఇరువైపులా 15 పిల్లర్ల నిర్మాణం పూర్తయింది. వీటిపై కాంక్రీట్ స్లాబ్‌లను అమర్చే ప్రక్రియ జరుగుతోంది. వంతెనపై నాలుగు వరుసల రోడ్డు నిర్మాణానికి అవసరమైన 128 కాంక్రీట్ సెగ్మెంట్లలో 50 శాతం ఇప్పటికే అమర్చారు.ముఖ్యంగా, నది మధ్యలో నిర్మించాల్సిన రెండు ప్రధాన పిల్లర్లు (ఖ-7, ఖ-8), వీటిపైనే వంతెన తీగల నిర్మాణం ఆధారపడి ఉంటుంది, వాటి కాంక్రీట్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ప్రత్యేకమైన కేబుల్ బ్రిడ్జి నమూనా నది మధ్యలో ఎక్కువ పిల్లర్ల అవసరాన్ని తగ్గిస్తుంది. కేవలం ఈ రెండు పిల్లర్ల నుండి అమర్చే బలమైన కేబుల్ బ్రిడ్జి పూర్తి భారాన్ని మోస్తాయి. బ్రిడ్జి 21 మీటర్ల వెడల్పుతో, మధ్యలో డివైడర్‌తో పాటు నాలుగు వరుసల రహదారిని, ఇరువైపులా ఫుట్‌పాత్‌లను కలిగి ఉంటుంది. ప్రస్తుతం పాత వంతెనపై రాకపోకలు నిలిపేశారు. అప్రోచ్ రోడ్డు పనులు వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే రాకపోకలను పునరుద్ధరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఈ తీగల వంతెన పూర్తయితే ఖమ్మం నగరం ఒక కొత్త పర్యాటక ప్రాంతంగా మారుతుందని అధికారులు చెబుతున్నారు.

## రేవంత్ కాళ్లకు మొక్కిన ఐఏఎస్ సీఎస్ సీరియస్ వార్నింగ్

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అచ్చంపేటలో పర్యటించారు. అక్కడ ఓ సభలో ప్రసంగించారు. ఆ సమయంలో ఐఏఎస్ అధికారి డా. ఎ. శరత్ ఆయన కాళ్లు మొక్కారు. ఈ ఫోటోలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అచ్చంపేటలోని అమ్రాబాద్ మండలం మాచారంలో ఇందిర సౌర గిరి జల వికాసం పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మించిన సీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఓ ప్రభుత్వ ఆయన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్ననగా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీగా పని చేస్తున్న ఐఏఎస్ ఏ.శరత్ ఆయన కాళ్లు మొక్కారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఇక్కడ ఐఏఎస్ కాళ్లు మొక్కిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గమనించనట్టు తెలుస్తోంది. కానీ సోషల్ మీడియాలో ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో సదరు ఐఏఎస్ అధికారిపై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది.ఐఏఎస్ అధికారి శరత్ వ్యవహారం వివాదాస్పదం అయింది. దీంతో తెలంగాణ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు సీరియస్ అయ్యారు. ప్రభుత్వ అధికారులందరికీ కీలక సూచనలు చేస్తూ సర్క్యులర్ పంపించారు. ప్రభుత్వ సమావేశాల్లో కానీ.. ప్రజా సమావేశాల్లో కానీ అధికారులు ఎవరూ అనుచితంగా ప్రవర్తించవద్దని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరారు. 1968 ఏఐఎస్ రూల్స్ కు అనుగుమంగా మసలుకోవాలన్నారు. అధికారుల ప్రవర్తన ప్రజల్లో నమ్మకం పెరిగేలా ఉండాలి కానీ.. తగ్గేలా ..నవ్వుల పాలయ్యేలా ఉండకూడదన్నారు. ఏఎస్ అధికారులు రాజకీయ నాయకులతో ఉన్నపుడు బాధ్యతగా వ్యవరించాలి అంటూ తెలంగాణ సీఎస్ రామకృష్ణ మండిపడ్డారు. ఐఏఎస్ అధికారులు ఆల్ ఇండియా సర్వీసెస్ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించకూడదని.. ప్రజా సమావేశాల్లో పాల్గొన్నప్పుడు అనుచిత ప్రవర్తన మానుకోవాలని అన్నారు. ఐఏఎస్ అధికారులే ఇలా ప్రవర్తిస్తే ప్రజల్లో అధికారుల పట్ల ఉన్న నమ్మకం తగ్గుతుందని ప్రభుత్వం హెచ్చరించింది. అధికారి ఎల్లప్పుడు పరిపూర్ణ నిజాయితీతో ఉండాలని సూచించింది.

ఇకపై ఇలాంటి చర్యలు జరిగే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పింది. ఐఏఎస్ అధికారుల అనుచిత ప్రవర్తనపై క్రమశిక్షణ చర్యలు తప్పవని..ప్రజల్లో గౌరవాన్ని నిలబెట్టుకోవాలంటే అధికారుల తీరు మారాలని సీఎస్ చాలా గట్టిగా చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కూడా 1964 తెలంగాణ సివిల్ సర్వీసెస్ రూల్స్ అతిక్రమించొద్దు అని ఆదేశాలు జారీ చేసింది. గతంలో తెలంగాణ సీఎం కేసీఆర్ .. కలెక్టర్ల కార్యాలయాలను ప్రారంభించడానికి వెళ్లినప్పుడల్లా అక్కడి అధికారులు కేసీఆర్ కాళ్లకు మొక్కేవారు.

## దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ

-మొదటిపేజీ తరువాయి

తెచ్చుకున్నారు. దేశ పౌరులపై దాడులకు తెగబడితే ఆనాడు ఇందిరమ్మ పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పారు. మా దేశాన్ని మేం రక్షించుకోగలుగుతాం.. ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ఆమె ఆనాడే స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబితే కాల్పుల విరమణ చేసిన పరిస్థితి ఇప్పటి కేంద్ర ప్రభుత్వానిది. రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా భాజపా నాయకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రానికి అండగా నిలబడాల్సిన సమయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బయటకు రాలేదు. మేం బయటకు వచ్చి మద్దతు తెలిపాం. ఆనాడు కనీసం మమ్మల్ని అభినందించని వ్యక్తి.. ఈరోజు రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారు. తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే కిషన్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారు. సెక్రటేరియట్ దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొందరు విమర్శలు చేశారు. సంకుచిత మనస్తత్వం కలిగిన కొందరు ఆ వ్యాఖ్యలు చేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబానిది, కాంగ్రెస్ పార్టీది. దేశ రక్షణ కోసం భారత జవాన్లకు అండగా నిలబడతాం.. అది మా బాధ్యత. దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం.. దేశ భద్రతకు కట్టుబడి పనిచేస్తాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## మంత్రి ఉత్తమ్ హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్



**సూర్యాపేట:** తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌కు ప్రమాదం తప్పింది. ఉత్తమ్ హెలికాప్టర్ కోదాడలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. వాతావరణ శాఖ అధికారుల సూచన మేరకు అత్యవసరంగా ల్యాండ్ అయినట్టు తెలిసింది. వివరాల ప్రకారం.. మంత్రి ఉత్తమ్ కుమార్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. హుజూర్‌నగర్ మండలం మేళ్లచెరువులో హెలికాప్టర్ ల్యాండ్ కావాల్సి ఉండగా.. వాతావరణశాఖ అధికారుల సూచన మేరకు అత్యవసరంగా ల్యాండ్ చేశారు. కమ్ముకున్న మబ్బులు, గాలివాన నేపథ్యంలో పైలట్ అప్రమత్తమయ్యారు. దీంతో, అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అనంతరం, మంత్రి ఉత్తమ్ కుమార్.. కోదాడ నుంచి హుజూర్ నగర్‌కు రోడ్డు మార్గంలో వెళ్లిపోయారు.

## కాంగ్రెస్, భాజపా నాటకంలో భాగంగానే కేసీఆర్‌కు నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. ప్రజాపాలన.. కమీషన్ల పాలనగా మారిందని ఆరోపించారు. "ఎన్ని నోటీసులు ఇచ్చినా అవన్నీ దూదిపింజల్లా ఎగిరిపోతాయి. న్యాయం, ధర్మం గెలుస్తాయి.. నిజాయతీ ఎప్పటికీ ఓడిపోదు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి చనిపోతే ఇంకా మృతదేహాలు బయటకు తీయలేదు. నల్గొండలో సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలింది.. ఇప్పటికీ చర్యల్లేవు. ఆరు గ్యారంటీలు అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం బంగారం ఏమైంది. రూ.4 వేల పింఛన్ల మాట ఏమైంది" అని కేటీఆర్ ప్రశ్నించారు.

## టీకాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావుకు షోకాజ్ నోటీసులు... కారణం ఇదే!

**టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌పై వ్యాఖ్యలు, నిరసనలే కారణం**

**క్రమశిక్షణ ఉల్లంఘించారన్న జాతీయ మహిళా కాంగ్రెస్**

**ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని సునీతా రావుకు ఆదేశం**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత వ్యవహారాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావుకు పార్టీ అధిష్ఠానం షోకాజ్ నోటీసులు జారీ చేయడం కలకలం రేపుతోంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌పై ఆమె చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్‌లో చేపట్టిన నిరసన కార్యక్రమాలపై కాంగ్రెస్ హైకమాండ్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. క్రమశిక్షణ నియమావళిని ఉల్లంఘించిన కారణంగా సునీతా రావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఈ నోటీసులు పంపినట్లు సమాచారం. పార్టీలో ఏవైనా సమస్యలుంటే అంతర్గత వేదికలపై చర్చించాలని, బహిరంగంగా ఆరోపణలు చేయడం, నిరసనలకు దిగడం సరికాదని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నోటీసులో, సునీతా రావు తన వైఖరిపై ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని స్పష్టం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నిర్దేశిత గడువులోగా సమాధానం రాకపోతే, కాంగ్రెస్ పార్టీ నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించినట్లు సమాచారం. కొద్ది రోజుల క్రితం సునీతా రావు, గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఛాంబర్ ఎదుట కొందరు మహిళా నాయకులతో కలిసి ధర్నాకు దిగిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీలో మహిళా నేతలకు నామినేటెడ్ పదవుల కేటాయింపులో అన్యాయం జరుగుతోందని, వారికి సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వం, కార్పొరేషన్ పదవుల్లోనూ మహిళలకు తగిన వాటా దక్కడం లేదని, పార్టీ నాయకత్వం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా, మహేష్ గౌడ్ తన బంధువులకే పదవులు కట్టబెడుతున్నారంటూ ఆమె చేసిన ఆరోపణలు పార్టీలో తీవ్ర దుమారం రేపాయి. అధికార పార్టీలో ఉంటూ, పార్టీ కార్యాలయంలోనే టీపీసీసీ అధ్యక్షుడిపై ఆరోపణలు చేస్తూ నిరసనకు దిగడాన్ని జాతీయ మహిళా కాంగ్రెస్ నాయకత్వం సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే సునీతా రావుకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, వివరణ కోరినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## కుటుంబ సమేతంగా దర్శించుకున్న కాకినాడ ఎమ్మెల్యే పంతం నానాజీ



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 21:** శ్రీకాళహస్తీశ్వరస్వామి అమ్మవార్ల దర్శనార్థమై కాకినాడ ఎమ్మెల్యే పంతం నానాజీ కుటుంబ సమేతంగా విచ్చేశారు. విచ్చేసిన వారికి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టేసాయి స్వాగతం పలికారు.అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. మృత్యుంజయ స్వామి సన్ని ధానం వద్ద శేషవస్త్రంతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని,తీర్థప్రసాదాలను అందచేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దండి రాఘవయ్య ,కుమార్, చిరంజీవి,సురేష్ పాల్గొన్నారు..

## సీఎంను కలసిన ఉపకులపతి
# ఆచార్య యం. దొరస్వామి



**గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 21:** కుప్పం నియోజకవర్గం గుడిపల్లిలోని ద్రావిడ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి వర్యులుని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యం. దొరస్వామి, మరియు రిజిస్టర్ వి కిరణ్‌కుమార్ విశ్వవిద్యాలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి వర్యులు విశ్వవిద్యాలయ అధికారులకు సూచించారు.

# మినీ మహానాడు సూపర్ సక్సెస్..

**ఎమ్మెల్యే డాక్టర్ థామస్**

**గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని పరిశ్రమల హబ్ నిర్మాణానికి కృషి చేస్తా..**

**మహానాడు కార్యక్రమంలో 25 అంశాలు ఆమోదం**

**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 21:**



గంగాధర్ నెల్లూరు నియోజక వర్గాన్ని పరిశ్రమల హబ్‌గా, నిర్మాణానికి కృషి చేస్తా అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. బుధవారం గంగాధర నెల్లూరు నియోజక వర్గం మినీ మహానాడు ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ రోడ్‌లోని ఎస్ఎల్వీ కళ్యాణమండపంలో నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌కు పసుపు జెండాలతో పూలవర్షంతో స్వాగతం పలికారు అలాగే క్రేన్ ద్వారా గజమాలతో ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కామర్స్ మాట్లాడుతూ ఈ మినీ మహానాడు సూపర్ సక్సెస్ అయిందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు అలాగే మినీ మహానాడులో 25 అంశాలను ప్రభుత్వ ఎమ్మెల్యే ఆమోదం తెలిపారు ఇంకా ఏదైనా కావాలంటే తనకు తెలియజేస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ఎస్ఆర్ పురం మండలంలో బాలికల జూనియర్ కళాశాల ఫైర్ స్టేషన్ మంజూరు చేశానని అలాగే కార్వేటినగరం పెనుమూరు మండలాల్లో 50 పడకల ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. అలాగే చిత్తూరు తచ్చూరు జాతీయ రహదారి మన నియోజకవర్గంలో పరిధిలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నాను అని అన్నారు. అలాగే కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి మూలస్తంభాలు అని కార్యకర్తల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఏ కార్యకర్త ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ థామస్ భరోసా ఇచ్చాడు... ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ పురం మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు జిల్లా తెలుగుదేశం నాయకులు గంధమనేని రాజశేఖర్ నాయుడు బి కే ఎన్ మునివర్ధనాయుడు, వేమన నాయుడు పైనేని మురళి, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు జయరాజ్, గంగాధర్ నెల్లూరు మండల అధ్యక్షుడు స్వామి దాస్ తెలుగుదేశం జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి కృష్ణం నాయుడు యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు నిరంజన్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ పుల్లూరు బాబు మాధవ నాయుడు గజేంద్ర తిరుమల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ నచ్చే కొత్త స్కూటర్

ఆధునిక కాలంలో ఎలక్ట్రిక్ స్కూటర్ల విక్రయాలు జోరుగా సాగుతున్నప్పటికీ పెట్రోలుతో నడిచే వాహనాలకు డిమాండ్ ఏమాత్రం తగ్గలేదు. వీటిని కొనుగోలు చేయడానికి ప్రజలు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. మంచి పనితీరుతో ఇవి ప్రజల నమ్మకాన్ని పొందాయి. అలాంటి వాటిలో సుజుకీ యాక్సెస్ స్కూటర్ ఒకటి. ఎలక్ట్రిక్ వాహనాల హవాలోనూ దీని విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రైడ్ కనెక్ట్ పేరుతో సుజుకి యాక్సెస్ కొత్త ఎడిషన్ ను విడుదల చేసింది. ఈ స్కూటర్ ప్రత్యేక డిజైన్, ఆకర్షణీయమైన రంగులతో ఆకట్టుకుంటోంది. మన దేశంలో అత్యధికంగా అమ్ముడయ్యే స్కూటర్లలో సుజుకి యాక్సెస్ ఒకటి. దీనిలో కొత్త ఎడిషన్ ను సుజుకి మోటార్ సైకిల్ ఇండియా విడుదల చేసింది. దీని ధరను రూ.1,01,900 (ఎక్స్ షోరూమ్)గా నిర్ణయించారు. 4.2 అంగుళాల కలర్ డీఎఫ్ టీ డిస్ ప్లేలో విజువల్స్ చాలా స్పష్టంగా కనిపిస్తాయి. పెర్ల్ మ్యాట్ ఆక్వా సిల్వర్ అనే కొత్త రంగులో దీన్ని తీసుకువచ్చారు. అలాగే ప్రస్తుతం ఉన్న మోటాలిక్ మ్యాట్ నంబర్ 2, మోటాలిక్ మ్యాట్ స్టెల్లార్ బ్లూ, పెర్ల్ గ్రేస్ వైట్, సాలిడ్ ఐస్ గ్రీన్ అనే రంగుల్లో కూడా అందుబాటులో ఉంది. కొత్త స్కూటర్ లో 124 సీసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. ఈ



కంపెనీకి చెందిన అన్ని 125 మోడళ్లలోనూ దీన్నే వినియోగిస్తున్నారు. ఈ ఇంజిన్ నుంచి 6500 ఆర్పీఎం వద్ద 8.31 బీహెచ్ పీ శక్తి, 5000 ఆర్పీఎం వద్ద 10.2 ఎన్ ఎం గరిష్ట టార్కు విడుదల అవుతుంది. ఇంజిన్ ఫ్యూయల్ ఇంజెక్షన్, సీవీటి ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్, కిక్ - ఎలక్ట్రిక్ స్టార్టర్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. ఇతర ప్రత్యేకతల్లోకి వెళితే స్కూటర్ ముందు భాగంలో ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, వెనుక భాగంలో ఎల్ఈడీ టెయిల్ ల్యాంప్ ఏర్పాటు చేశారు. వన్ పుష్ సెంట్రల్ లాక్ సిస్టమ్, ఎక్స్ టర్నల్ ఫ్యూయల్ ఫిల్లర్ క్యాప్ ఆకట్టుకుంటున్నాయి. సుజుకీ ఇంజిన్ కిల్ స్విచ్, యూఎస్ బీ పోర్టు, ముందు భాగంలో యుటిలిటీ పాకెట్లు, రెండు హుక్కులు, సీటు కింద రెండు హుక్కులు, స్టోరేజీ తదితర ఫీచర్లు ఆకట్టుకుంటున్నాయి. సుజుకి యాక్సెస్ రైడ్ కనెక్ట్ ఎడిషన్ స్కూటర్ 46 కిలోమీటర్ల మైలేజీ ఇస్తోంది. టెలిస్కోపిక్ యూనిట్లు, వెనుక భాగంలో స్వింగ్ ఆర్మ్ మౌంటెడ్ సస్పెన్షన్, ముందు భాగంలో డ్రమ్, డిస్క్ బ్రేకులు, వెనుక వైపు డ్రమ్ బ్రేకులు అమర్చారు. ఈ స్కూటర్ ఫ్యూయల్ ట్యాంకు కెపాసిటీ 5.3 లీటర్లు. బరువు సుమారు 106 కిలోలు. కాగా.. సుజుకి మోటారు సైకిల్ ఇండియా ప్రైవేటు లిమిటెట్ సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ దీపక్ ముత్రేజా మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో రాకపోకలకు వీలుగా ఉండేలా కొత్త స్కూటర్ ను తయారు చేశామన్నారు. ట్రాఫిక్ రద్దీలోనూ చాలా సులువుగా డ్రైవింగ్ చేసుకోవచ్చు న్నారు. కలర్ టీఎఫ్ టీ డిజిటల్ డిస్ ప్లే, ఆకర్షణీయమైన రంగుతో అందంగా తీర్చిదిద్దాం. విశ్వసనీయత, సౌకర్యం, సామర్థ్యానికి ఈ స్కూటర్ నిదర్శనంగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

# మన ఆర్థిక వ్యవస్థకు ఐక్యరాజ్యసమితి కితాబు

భారతీయులందరూ గర్వపడే ఓ విషయాన్ని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉంటే, భారతదేశం మాత్రం ప్రగతిపథంలో దూసుకుపోతోందని తెలిపింది. ఇది మన పాలకులు, ప్రజలు, వ్యాపారవేత్తల సమర్థతకు నిదర్శనంగా నిలిచింది. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితి ఓ నివేదికలో వెల్లడించింది. దానిలో మన ఆర్థిక వ్యవస్థ పెరుగుదలను కొనియాడింది. ఈ నివేదికను ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగం (డీఈఎస్ఏ)లోని ఆర్థిక విశ్లేషణ, విధాన విభాగంలోని గ్లోబల్ ఎకనామిక్ మానిటరింగ్ బ్రాంచ్ తయారు చేసింది. ఐక్యరాజ్యసమితి నివేదికలో అనేక విషయాలను వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత దేశ ఆర్థిక వృద్ధిని 6.3 శాతంగా అంచనా వేసింది. ఇది పెద్ద దేశాల ఆర్థిక వ్యవస్థ కంటే అత్యధికమని తెలిపింది. ఈ ప్రగతి 2026 వరకూ కొనసాగుతుందని, మొత్తానికి 6.4 శాతం వృద్ధి నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రపంచ ఆర్థిక వృద్ధి 2025లో 2.4 శాతానికి మందగిస్తుం దని అంచనా వేసింది. ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. సరిహద్దు వివాదాలు ఎక్కువయ్యాయి. దేశాల విధానాల్లో మార్పులు సంభవించాయి. దీంతో పెట్టుబడుల్లో క్షీణత ఏర్పడింది. ఇదే సమయంలో భారత దేశంలో అభివృద్ధి గణాంకాలు ఆశాజనకంగా ఉన్నాయి. ఉత్సాహభరితమైన మూలధన మార్కెట్లు, మంచి ఉత్పత్తులు, రికార్డు స్థాయిలో ఎగుమతులు, బలమైన రక్షణరంగం దీనికి ప్రధాన కారణాలుగా చెబుతు



న్నారు. మంచి విధాన ఎంపి కలు, బలమైన దేశీయ డిమాండ్, స్థిరమైన ప్రభుత్వ వ్యయం కూడా మన ఆర్థిక వృద్ధికి కారణాలని చెప్పవచ్చు. వీటితో ప్రజలకు చక్కని ఉపాధి అవకాశాలు ఏర్పడుతున్నాయి. అలాగే ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి దోహదం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో 2025 నాటికి ద్రవ్యోల్బణం 4.3 శాతం తగ్గుతుందని అంచనా వేశారు. మార్కెట్లు కూడా ప్రగతి పథంలో పయని స్తున్నాయి. పెట్టుబడిదారులకు స్టాక్ లు లాభాలను ఆర్జించిపెడుతున్నాయి.

## స్పోర్ట్స్

## ప్లే ఆఫ్స్ బెర్తుకోసం ముంబైతో అమీతుమీ..
# ఢిల్లీ ఆశలన్నీ వీళ్లపైనే!

ఐపీఎల్ 18వ సీజన్‌లో చివరి ప్లే ఆఫ్స్ బెర్తుపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఇప్పటికే గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్, బెంగళూరు జట్లు నాకౌట్‌కు దూసుకెళ్లగా.. ముంబై ఇండియన్స్ ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య పోటీ నెలకొంది. ఈ సీజన్‌లో అదరగొడుతున్న ఇరుజట్లు బుధవారం వాంఖడేలో అమీతుమీకి సిద్ధమయ్యాయి. అయితే. వర్షం ముప్పు ఉన్నందున పూర్తిగా 20 ఓవర్ల ఆట సాధ్యమవుతుందా? అనేది సందేహంగా ఉంది. మాజీ ఛాంపియన్ అయిన ముంబై మరోసారి ప్లే ఆఫ్స్‌పై కన్నేయగా.. తొలి టైటిల్ కోసం నిరీక్షిస్తున్న ఢిల్లీ ఎలాగైనా గెలుపొందాలనే కసితో ఉంది. ఈ నేపథ్యలో అక్షర్ పటేల్ బృందం సమిష్టిగా రాణించాలని భావిస్తోంది. ముంబై మాత్రం ఎప్పటిలానే ఓపెనర్లు, సూర్య, తిలక్‌పై.. పేస్ బౌలింగ్ యూనిట్‌పై భరోసా ఉంచుతోంది.

**వాంఖడేలోనే బోణీ**

పద్దెనిమిదో సీజన్‌లో వరుసగా రెండు ఓటములు పలకరించిన వేళ.. వాంఖడేలోనే ముంబై బోణీ కొట్టింది. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతాను ఓడించిన పాండ్యా సేన ఆ తర్వాత ఆర్సీబీ చేతిలో ఓడిపోయింది. అయితే.. ఢిల్లీపై విజయంతో ట్రాక్‌లో పడిన ముంబై.. వరుసగా ఆరు మ్యాచుల్లో జయభేరి మోగించి అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ఓపెనర్లు రోహిత్ శర్మ రియాన్ రికెల్టన్ లు శుభారంభాలు ఇస్తుండగా.. మిడిల్ ఓవర్లలో సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, కెప్టెన్ హార్దిక్ పాండ్యాలు దంచికొడుతున్నారు. ఆపై బుమ్రా, బౌల్ట్, చాహర్‌లు ప్రత్యర్థి బ్యాటర్లను వణికిస్తూ పవర్ ప్లేలోని వికెట్లు తీసి ముంబైకి బ్రేకిస్తున్నారు. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా కరణ్ శర్మ మ్యాచ్ విన్నర్‌గా మారడం మాజీ ఛాంపియన్‌ను ప్లే ఆఫ్స్‌కు మరింత చేరువ చేసింది. మంగళవారం కూడా ముంబై టాప్ గన్స్ చెలరేగితే ఢిల్లీ ప్లే ఆఫ్స్ ఆశలు గల్లంతవ్వడం ఖాయం. అయితే.. బ్యాటింగ్‌లో బలంగా కనిపిస్తున్న ఆ జట్టును ముంబై పేసర్లు ఎంతలోపు కట్టడి చేస్తారు? అనేదానిపై పాండ్యా జట్టు గెలుపు అవకాశాలు ఉన్నాయి.

**రాహుల్ సరే.. బౌలింగే సమస్య**

సీజన్ ఆరంభంలో వరుస విజయాలతో టైటిల్ ఫేవరెట్‌గా మారిన ఢిల్లీ క్యాపిటల్స్ ఆ తర్వాత తడబడింది. ఓపెనర్‌గా





ఒక్క మ్యాచ్‌లోనే ఇరగదీసిన కరుణ్ నాయర్ (%ఖుతీబఅ ఛీఱఅతీ%) ఆ తర్వాత విఫలమవుతున్నాడు. దాంతో, ఢిల్లీకి శుభారంభం లభించడం పెద్ద సమస్యగా మారింది. అయితే.. మిడిల్ ఓవర్లలో దంచేస్తూ.. ఢిల్లీ పాలిట ట్రబుల్ షూటర్‌లా మారిన కేఎల్ రాహుల్ (%ఖూ ఞుష్ట్రబశ్రీ%) విధ్వంసక బ్యాటింగ్‌తో అలరిస్తున్నాడు. కుర్రాడు ట్రిస్టన్ స్టబ్స్, ఆశుతోష్ శర్మలు ఫామ్‌లో ఉండడం ఆ జట్టుకు శుభపరిణామం. కానీ, పేస్ బౌలింగ్ యూనిట్ మాత్రం మెరుగవ్వాల్సి ఉంది. ఎందుకంటే.. ఐపీఎల్ వాయిదా పడడంతో మిచెల్ స్టార్క్(%వీఱష్ట్రవశ్రీశ్రీ క్షుతీష%) సేవల్ని ఢిల్లీ కోల్పోయింది. పదునైన యార్కర్లు సంధిస్తూ.. బ్యాటర్లను భయపెట్టే ఆ ఆసీస్ స్పీడ్‌స్టర్ లేని లోటు గుజరాత్ మ్యాచ్‌లో కనిపించింది. రాహుల్ సూపర్ సెంచరీతో 219 రన్స్ కొట్టిన అక్షర్ పటేల్ బృందం గెలుపు ఖాయం అనుకుంది. కానీ, స్టార్క్, ముకేశ్ కుమార్‌ల గైర్హాజరీలో గుజరాత్ యువ ఓపెనర్లు సాయిసుదర్శన్, శుభ్‌మన్ గిల్ జోడీని కట్టడి చేసే బౌలర్ కరువయ్యాడు. పేసర్లు ముస్తాఫిజుర్, నటరాజన్ పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. అక్షర్, కుల్దీప్ సైతం తేలిపోగా.. గుజరాత్ 10 వికెట్ల తేడాతో గెలుపొంది ప్లే ఆఫ్స్‌కు దూసుకెళ్లింది. ఒకవేళ ఈ మ్యాచ్ గెలిస్తే ఢిల్లీ ప్లే ఆఫ్స్ అవకాశాలు మెరుగయ్యేవి. కానీ.. బౌలింగ్‌లో తేలిపోయిన ఢిల్లీ.. చివరి రెండు లీగ్ మ్యాచుల్లో విజయం సాధిస్తేనే ప్లే ఆఫ్స్ చేరుతుంది. అయితే.. వాంఖడేలో ముంబై గెలిచిందంటే అక్షర్ పటేల్ సేన ఇంటిదారి పట్టాల్సిందే. అలా కాకుండా పాండ్యా బృందానికి ఢిల్లీ షాకిస్తే.. ఇరుజట్ల చివరి లీగ్ మ్యాచ్(పంజాబ్ కింగ్స్‌తో)లో గెలుపొందిన జట్టు ప్లే ఆఫ్స్ చేరుకుంటుంది. ఒకవేళ వర్షం అంతరాయం కలిగించకుంటే.. 200 ప్లస్ స్కోర్ నమోదయ్యే అవకాశముంది. అదే జరిగితే.. ఇప్పటివరకూ రెండొందల ప్లస్ కొట్టిన 17 మ్యాచుల్లో ముంబై గెలుపొందింది. 14 పర్యాయాలు 200 ప్లస్ చేసిన ఢిల్లీ 13 మ్యాచుల్లో ప్రత్యర్థికి చెక్ పెట్టింది.

## ఇంగ్లండ్ తుది జట్టు ప్రకటన



ట్రెంట్‌బ్రిడ్జ్ వేదికగా జింబాబ్వేతో రేపటి నుండి (మే 22) ప్రారంభం కాబోయే నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్ కోసం ఇంగ్లండ్ తుది జట్టును ప్రకటించారు. ఈ జట్టుకు సారథిగా బెన్ స్టోక్స్ వ్యవహరించనున్నాడు. ఈ మ్యాచ్‌తో ఎసెక్స్ సీమర్ సామ్ కుక్ టెస్ట్ అరంగేట్రం చేయనున్నాడు. ఈ మ్యాచ్‌లో జేమీ స్మిత్ ఇంగ్లండ్ వికెట్‌కీపర్‌గా వ్యవహరించనున్నాడు. యువ స్పిన్నర్ షోయబ్ బషీర్ తుది జట్టులో చోటు దక్కించుకున్నాడు. టాపార్డర్‌లో జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్ కొనసాగనున్నారు. పేస్ విభాగంలో గస్ అట్కిన్సన్, జోష్ టంగ్, సామ్ కుక్ ఉండనున్నారు. ఇంగ్లండ్ జింబాబ్వేతో చివరిసారిగా 2003లో టెస్ట్ మ్యాచ్ ఆడింది. ఇంగ్లండ్ హోం సమ్మర్‌లో ఇదే తొలి టెస్ట్ మ్యాచ్ కానుంది. ఈ టెస్ట్ మ్యాచ్ తర్వాత ఇంగ్లండ్ స్వదేశంలో వెస్టిండీస్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌లు ఆడనుంది. ఈ సిరీస్‌లు మే 29 నుంచి ప్రారంభమవుతాయి. ఈ సిరీస్‌ల్లో మొదటిగా వన్డేలు (3), ఆతర్వాత టీ20లు (3) జరుగనున్నాయి. ఈ సిరీస్‌ల కోసం కూడా ఇంగ్లండ్ జట్టును ఇదివరకే ప్రకటించారు. విండీస్‌తో సిరీస్‌ల తర్వాత ఇంగ్లండ్ స్వదేశంలోనే భారత్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ జూన్ 12 నుంచి ప్రారంభం కానుంది. అనంతరం ఈ ఏడాది నవంబర్‌లో ఇంగ్లండ్ ఆస్ట్రేలియాతో యాషెస్ సిరీస్‌లో తలపడుతుంది. జింబాబ్వేతో టెస్ట్ మ్యాచ్‌కు ఇంగ్లండ్ ప్లేయింగ్ %శ×%: జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్, జేమీ స్మిత్, గస్ అట్కిన్సన్, సామ్ కుక్, జోష్ టంగ్, షోయబ్ బషీర్.